వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, మార్చి 22, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వారణాసి కాలేజీలో దారుణం.. విద్యార్థిని కాల్చి చంపిన మరో విద్యార్థి!

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కాలేజీ క్యాంపస్‌లోనే విద్యార్థిని మరో విద్యార్థి తుపాకీతో అతి కిరాతకంగా కాల్చి చంపాడు. ఉదయ్ ప్రతాప్ కాలేజీలో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. బీఎస్సీ చదువుతున్న సూర్య ప్రతాప్ సింగ్ (23) అనే విద్యార్థిని, మంజీత్ చౌహాన్ అనే మరో విద్యార్థి హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరిద్దరి మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హత్య జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుడు మంజీత్.. సూర్య ప్రతాప్‌పై దాదాపు 8 రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. కింద పడిపోయిన తర్వాత కూడా అతనిపైకి ఎక్కి మరీ కాల్పులు జరపడం అక్కడున్న వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనతో కాలేజీ క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆగ్రహించిన తోటి విద్యార్థులు ఫర్నిచర్ ను ధ్వంసం చేసి నిరసనలకు దిగారు. మరోవైపు, మృతుడి తండ్రి తన కుమారుడి అంత్యక్రియలు నిర్వహించేందుకు నిరాకరించారు. “నా కొడుకును చంపిన వాడిని ఎన్‌కౌంటర్ చేయాలి. అప్పుడే వాడి ఆత్మకు శాంతి” అని ఆయన డిమాండ్ చేశారు.



## ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం.. 48 గంటల్లో నిర్ణయం తీసుకోండి

**హర్మూజ్ జలసంధి వెంటనే తెరవాలంటూ అమెరికా డెడ్‌లైన్**

**లేకపోతే పవర్ ప్లాంట్లపై దాడుల హెచ్చరిక**

**డిగో గార్సియా దాడితో ఉద్రిక్తతలు**

**4 వారాలు దాటినా తగ్గని ఉద్రిక్తతలు**

**ట్రంప్ వ్యాఖ్యల్లో మారుతున్న ధోరణిపై చర్చ**

వాషింగ్టన్/పశ్చిమాసియా: పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని వచ్చే 48 గంటల్లోగా పూర్తిగా తెరిచి అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు అనుమతించాలన్నారు. లేనిపక్షంలో గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో సైనిక చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ట్రంప్ తన ‘ట్రూత్ సోషల్’ వేదికగా స్పందిస్తూ, ఇరాన్ నిర్ణయం తీసుకోకపోతే ఆ దేశంలోని కీలక విద్యుత్ కేంద్రాలపై లక్ష్యంగా

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి యాసంగి రైతు భరోసా పంపిణీ ప్రారంభం



**నర్మెట వేదికగా సీఎం చేతుల మీదుగా శ్రీకారం**

**తొలి విడతలో రూ.3,590 కోట్లు విడుదల**

**73 లక్షల మంది చిన్న రైతులకు నేరుగా లబ్ధి**

**ఎకరాకు రూ.6 వేల చొప్పున మొత్తం రూ.9 వేల కోట్లు**

**రెండో విడత, తుది చెల్లింపులకు షెడ్యూల్ సిద్ధం**

**ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభంతో రైతులకు కొత్త దారి**

హైదరాబాద్/సిద్దిపేట: రాష్ట్రంలో యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం నేటి నుంచి ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెటలో ఏర్పాటు చేసిన సభ వేదికపై నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే వేదికపై కొత్తగా నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను కూడా ప్రారంభించనున్నారు. మొదటి విడతలో రూ.3,590 కోట్ల నిధులను విడుదల చేయనుండగా, ఎకరం లోపు భూములు కలిగిన సుమారు 73 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరనుంది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.

**విడతల వారీగా నిధుల చెల్లింపు**

ఈ యాసంగి సీజన్‌కు ఎకరాకు రూ.6 వేల చొప్పున మొత్తం సుమారు 150 లక్షల ఎకరాలకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం చెల్లించనుంది. మొదటి విడత అనంతరం 20 రోజులలో రూ.2,650 కోట్లను రెండో విడతగా జమ చేస్తారు. మిగిలిన మొత్తాన్ని ఏప్రిల్ నెలాఖరు నాటికి రైతుల ఖాతాల్లోకి పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. నర్మెటలో జరిగే కార్యక్రమానికి అన్ని శాఖలు విస్తృత ఏర్పాట్లు చేశాయి. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ అక్కడే మకాం వేసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**ఆయిల్‌పామ్‌తో కొత్త అవకాశాలు**

సిద్దిపేట జిల్లా నర్మెటలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సీఎం ప్రారంభించనున్నారు. ఈ పరిశ్రమ ద్వారా పామాయిల్ సాగుకు ప్రోత్సాహం లభించడమే కాకుండా, రైతులకు అదనపు ఆదాయం అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, సెంట్రల్ డ్రగ్ స్టోర్, పీహెచ్‌సీలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. గజ్వేల్ పరిధిలోని పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.

**రాజకీయ ఆరోపణలకు కౌంటర్**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిపక్షాల విమర్శలను ఖండించారు. కాళేశ్వరం జలాలతో పామాయిల్ సాగు సాధ్యం కాదని,

(మిగతా 2వ పేజీలో)



## సిట్ వలలో డ్రగ్ పెడ్లర్ అభిషేక్‌సింగ్

**రోహిత్‌రెడ్డి డ్రైవర్‌కు సరఫరా చేసినట్టు ఆరోపణలు**

**24 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అనుమానం**

**లింకులపై సిట్ దర్యాప్తు ముమ్మరం**

**ఫామ్‌హౌస్‌పై పోలీస్ కట్టుదిట్టమైన పహారా**

మొయినాబాద్/శంషాబాద్ రూరల్: ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ప్రధాన పాత్రధారిగా భావిస్తున్న డ్రగ్ పెడ్లర్ అభిషేక్‌సింగ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకోవడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అభిషేక్‌సింగ్ డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి డ్రైవర్‌కు డ్రగ్స్ సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా అభిషేక్‌సింగ్‌ను ప్రశ్నిస్తున్న అధికారులు, డ్రగ్స్ సరఫరా మార్గాలు, కొనుగోలుదారుల వివరాలపై దృష్టి సారించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రోహిత్‌రెడ్డి అనుచరులు అభిషేక్ ద్వారా సుమారు 24 సార్లు

(మిగతా 2వ పేజీలో)

# ప్రైవేటు మెంబర్ బిల్లుతో ప్రభుత్వంపై ఒత్తిడి

**న్యాయ నిపుణులతో కేటీఆర్ సుదీర్ఘ చర్చలు.. ఉభయ సభల్లో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు**

**అన్ని పార్టీల మద్దతు కోసం ప్రయత్నాలు.. చట్టపరమైన పోరాటానికి సంకేతాలు**



హైదరాబాద్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. ఈ హామీలకు చట్టబద్ధత కల్పించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే వ్యూహాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలు, న్యాయ నిపుణులతో తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించారు. బిల్లును ప్రవేశపెట్టడంలో ఉన్న చట్టపరమైన అవకాశాలు, విధి విధానాలపై విస్తృతంగా చర్చించారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, న్యాయ నిపుణులు బీఎస్ ప్రసాద్, మోహన్‌రావు తదితరులు

(మిగతా 2వ పేజీలో)



## జీవన్‌రెడ్డి మంత్రి పదవి ఆశించడంలో తప్పు లేదు: శ్రీధర్‌బాబు

**రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకుంటారని విశ్వాసం**

**ఈనెల 25న అనుచరులతో కీలక ప్రకటనకు సన్నాహాలు**

**జగిత్యాలలో రాజకీయంగా పెరుగుతున్న ఉత్కంఠ**

కరీంనగర్/జగిత్యాల: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా వ్యవహారం కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన తన నిర్ణయాన్ని పునరాలోచన చేస్తారని మంత్రి శ్రీధర్‌బాబు ఆశాభావం

(మిగతా 2వ పేజీలో)

## భారత్‌పై దాడి చేస్తాం: పాక్ మాజీ రాయబారి

**అమెరికా దాడి చేస్తే ఢిల్లీ, ముంబై లక్ష్యమంటూ బాసిత్ వ్యాఖ్యలు**

**సీఎన్ఎన్‌న్యూస్18 వేదికగా సంచలన ప్రకటన**

**పాకిస్తాన్ వైఖరిపై భారత్‌లో తీవ్ర విమర్శలు**

**పొరుగుదేశంపైనే ప్రతిదాడి అన్న వ్యాఖ్యలపై ఆగ్రహం**

**భద్రతాపరంగా అప్రమత్తంగా ఉండాలని నిఘా వర్గాల హెచ్చరిక**



న్యూఢిల్లీ: పాకిస్తాన్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. పశ్చిమాసియా యుద్ధం దక్షిణాసియాకు విస్తరించి, అమెరికా పాకిస్తాన్‌పై దాడి చేస్తే ప్రతిగా భారత్‌పైనే దాడి చేస్తామని

(మిగతా 2వ పేజీలో)



## జూబ్లీహిల్స్ రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు బ్రేక్



## కబ్జా చేసి ఫామ్ హౌస్ కడితే కచ్చితంగా కూల్చివేస్తాం

**: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

# సిట్ వలలో డ్రగ్ పెడ్లర్ అభిషేక్‌సింగ్

మత్తు పదార్థాలు కొనుగోలు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభిషేక్‌సింగ్ అరెస్ట్‌తో ఈ కేసులో మరిన్ని పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. డ్రగ్స్ కొనుగోలు చేసిన వ్యక్తుల జాబితాను గుర్తించేందుకు ఫోన్ కాల్ డేటా, చాటింగ్ వివరాలు, బ్యాంకింగ్ లావాదేవీలను సిట్ విశ్లేషిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో 11 మందిపై కేసులు నమోదు కాగా, ముగ్గురు నిందితులు జైలులో ఉన్నారు. మరికొందరు బెయిల్‌పై బయట ఉన్నప్పటికీ, విచారణకు హాజరవుతున్నారు.

### కస్టడీపై కీలక నిర్ణయం

రిమాండ్‌లో ఉన్న నిందితులను కస్టడీకి తీసుకుని మరింత లోతుగా విచారణ జరపాలని సిట్ యోచిస్తోంది. దీనిపై కోర్టు తీర్పు సోమవారం వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. కేసు పురోగతికి ఇది కీలకమవుతుందని అధికారులు భావిస్తున్నారు. డ్రగ్స్ పార్టీ జరిగిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మార్చి 14న జరిగిన ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈగల్ టీం, స్థానిక పోలీసులు కలిసి దాడి చేయగా కాల్పులు జరగడం కేసును మరింత తీవ్రతరం చేసింది. ఫామ్‌హౌస్‌లో ఉన్న లగ్జరీ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పర్యవేక్షిస్తున్నారు. బయటి వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఇదే సమయంలో, ఫామ్‌హౌస్ నిర్మాణం జరిగిన భూమి అసైన్డ్ కిందకు వస్తుందనే అనుమానాలతో అధికారులు భూ రికార్డులను పరిశీలిస్తున్నారు.

### కూల్చివేతకు సిద్ధం?

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే ఫామ్‌హౌస్‌ను సీజ్ చేసి కూల్చివేయడానికి కూడా అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా అన్ని విధాలుగా పరిశీలనలు జరుపుతున్నారు. డ్రగ్స్ కేసు దర్యాప్తు వేగం పెరగడంతో, ఇందులో భాగమైన నెట్‌వర్క్ మొత్తం వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ కేసు ఇంకా ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాల్సి ఉంది.



# ప్రైవేటు మెంబర్ బిల్లుతో ప్రభుత్వంపై ఒత్తిడి

ఈ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే శుక్రవారం అసెంబ్లీ, మండలిలో ఈ ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. దీనికి ముందు స్పీకర్, మండలి చైర్మన్‌ను కలిసి అనుమతి కోరాలని పార్టీ నిర్ణయించింది. బిల్లు ప్రవేశపెట్టిన అనంతరం అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేపట్టనుంది. అవసరమైతే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బిల్లుల కాపీలు అందజేసి మద్దతు కోరాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చట్టబద్ధం చేస్తే మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ జరిగేలా బిల్లును రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత ఈ బిల్లుకు మద్దతుగా తమ ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా హామీల అమలుకు కట్టుబడి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని సవాల్ విసిరారు. అదే సమయంలో, గతంలో ప్రైవేటు మెంబర్ బిల్లులు ఆమోదం పొందిన ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. చట్టపరంగా ఇది సాధ్యమేనని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఒకసారి ఈ బిల్లు చట్టబద్ధత పొందితే ప్రభుత్వానికి హామీల అమలు తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. తొలి రోజే సీఎం సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి



పోయిందని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వం బిల్లును అనుమతించకపోతే తదుపరి దశలో చట్టపరమైన పోరాటానికి దిగుతామని కూడా బీఆర్ఎస్ సంకేతాలు ఇచ్చింది. దీంతో ఆరు గ్యారంటీల అమలు అంశం రాజకీయంగా మరింత కీలక మలుపు తిరిగే అవకాశం కనిపిస్తోంది.

# జూబ్లీహిల్స్ రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు బ్రేక్

నగరంలోని బంజారాహిల్స్ విరించి ఆసుపత్రి నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు చేపట్టాలనుకున్న రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. ఈ ప్రాజెక్టు కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి చర్యలన్నీ వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని ఆదేశించింది. విచారణ సందర్భంగా జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భూసేకరణ చట్టం సెక్షన్ 21 ప్రకారం బాధితులకు నోటీసులు జారీ చేసేంత వరకు వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడింది. మార్చి 6న జారీ చేసిన నోటిఫికేషన్‌లో పునరావాస ప్రాంతం గురించి ప్రస్తావించకపోవడాన్ని తప్పుబట్టింది. భూసేకరణ నోటిఫికేషన్‌ను కేవలం వెబ్‌సైట్‌లో కాకుండా, ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న రెండు దినపత్రికల్లో (ఒకటి తప్పనిసరిగా తెలుగు పత్రిక అయి ఉండాలి) ప్రచురించాలని సూచించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం రోడ్డు విస్తరణ ప్రణాళికను పునఃసమీక్షిస్తున్నట్లు తెలిసింది. కోర్టు సూచించిన విధంగా చట్టపరమైన చిక్కులు లేకుండా ముందుకు వెళ్లేందుకు, ప్రముఖ తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కేసులో దెబ్బతింటున్న ఆస్తుల వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్ఎంసీని ఆదేశించిన ధర్మాసనం, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది.





## సౌదీపై ఇరాన్ క్షిపణి దాడుల్లో
# తెలంగాణ వ్యక్తి దుర్మరణం

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు ఓ తెలుగు వ్యక్తిని బలిగొన్నాయి. సౌదీ అరేబియాపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల కారణంగా తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన రవిగోపాల్ అనే వ్యక్తి మృతి చెందినట్టు భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు మరణించిన భారతీయుల సంఖ్య ఆరుకు చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మార్చి 18వ తేదీ రాత్రి సౌదీ రాజధాని రియాద్‌లోని కీలక లక్ష్యాలపై ఇరాన్ నాలుగు క్షిపణులను ప్రయోగించింది. అయితే సౌదీ గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని గాలిలోనే కూల్చివేశాయి. దురదృష్టవశాత్తూ, కూల్చివేసిన క్షిపణి శకలాలు రియాద్‌లోని ఒక ఆయిల్ రిఫైనరీ సమీపంలో పడ్డాయి. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న రవిగోపాల్‌పై ఈ శకలాలు పడటంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రవిగోపాల్ మృతి సమాచారంతో ఆయన కుటుంబం ఇప్పుడు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. “18వ తేదీ రాత్రి 9.30 గంటలకు రవితో 20 నిమిషాల పాటు మాట్లాడాం. ఆ తర్వాత కాల్ కట్ అయ్యింది, అప్పటి నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది“ అని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. రవికి భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. ఇంటికి ఆయనొక్కడే ఆధారం. ఇంటికి రవి ఒక్కడే ఆధారం. ఆయనకు భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. రవి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేర్చాలని, అనాథలైన తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక పరిహారం అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. మరోవైపు, విదేశాంగ శాఖ అధికారి అసీమ్ మహాజన్ మాట్లాడుతూ... మృతుడి కుటుంబంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉన్న భారతీయులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను
# ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్



స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్‘ వేదికగా హెచ్చరించారు. “ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది. సైబర్ నేరగాళ్లు అందమైన యువకులు లేదా సినీ నటుల ఫోటోలను డీపీలుగా పెట్టుకుని నకిలీ ఖాతాలతో అమ్మాయిలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఆ మాయమాటలకు ఆకర్షితులై కొందరు ఆడపిల్లలు వారిని గుడ్డిగా నమ్మి తమ వ్యక్తిగత ఫోటోలను, వీడియోలను పంచుకుంటున్నారు“ అని తెలిపారు. ఆ ఫోటోలను వారితో పంచుకోగానే ఆ అపరిచితులు రాక్షసులుగా మారిపోయి వాటిని అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వాటిని మార్ఫింగ్ చేసి డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పరువు పోతుందన్న భయంతో, ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక కొందరు అమ్మాయిలు అడిగినంత డబ్బులు ముట్టజెబుతూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక కొందరు తమ ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు విజ్ఞప్తి ఒక్కటేనని, మీకు ఆన్‌లైన్‌లో ఇలాంటి సమస్య లేదా అన్యాయం ఎదురైతే అస్సలు భయపడవద్దని, ఆ సైబర్ నేరగాళ్ల బ్లాక్ మెయిలింగ్‌కు లొంగవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పాలని అన్నారు. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కాస్త సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేదానిపై గమనిస్తూ ఉండాలని సూచించారు. ఫేక్ ప్రొఫైల్స్, ఫేక్ నెంబర్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు పట్టుబడబోమని సైబర్ నేరగాళ్లు భ్రమల్లో ఉండవద్దని, మీరు ఎక్కడున్నా సరే పట్టుకొచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## కబ్జా చేసి ఫామ్ హౌస్
## కడితే కచ్చితంగా కూల్చివేస్తాం
### : హైడ్రా కమిషనర్ రంగనాథ్



మాజీ మంత్రి మహేందర్ రెడ్డి ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కానీ ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఫామ్ హౌస్ కడితే అది ఎవరిదైనా కచ్చితంగా కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడిన ఆయన, చెరువులు, కుంటల కబ్జాల వెనుక ఎంతటివారు ఉన్నా వదిలి పెట్టబోమని హెచ్చరించారు. దుర్గం చెరువు విషయానికి వస్తే హైడ్రా రాకముందే అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నల్లకుంట, మాసాబ్ ట్యాంకు, కృష్ణానగర్ ఇలా పలు ప్రాంతాల్లో కబ్జాలు జరిగాయని, అన్నింటిపై దృష్టి సారించామని తెలిపారు. కబ్జాదారులను వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రజలు నివసించే ప్రాంతాలను మాత్రం ముట్టుకోబోమని హామీ ఇచ్చారు. హైడ్రా దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హైడ్రాకు రెఫరెండంగా జరిగిందని వ్యాఖ్యానించారు. హైడ్రాపై విమర్శలు, ఆరోపణలు చేసిన వారికి వ్యతిరేకంగా ఈ ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. ఇళ్లు కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కాకపోయినా ఏదో ఒకరోజు ప్రతి ఒక్కరు హైడ్రాను మెచ్చుకుంటారని రంగనాథ్ అన్నారు.

## ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం..
## 48 గంటల్లో నిర్ణయం తీసుకోండి



దాడులు జరుగుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా అతిపెద్ద పవర్ ప్లాంట్‌పై మొదటిగా దాడి జరగవచ్చని పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ తన భూభాగానికి దూరంగా ఉన్న హిందూ మహాసముద్రంలోని డిగో గార్సియా దీవిలోని అమెరికా సైనిక స్థావరంపై దాడి చేయడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. ఈ ఘటనతో ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులు మరింత వేడెక్కాయి. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలు గడిచినా పరిస్థితులు చల్లారకపోగా మరింత విషమిస్తున్నాయి. హార్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో కీలక మార్గం కావడంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు గ్లోబల్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

### ట్రంప్ వ్యాఖ్యల్లో మార్పు

ఇదిలా ఉండగా ట్రంప్ ఇటీవల యుద్ధంపై కొంత మృదువైన వైఖరిని ప్రదర్శించిన సంగతి తెలిసిందే. అమెరికా తన లక్ష్యాలను సాధించిందని, సైనిక చర్యలను తగ్గించే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే తాజాగా మళ్లీ కఠిన హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. ప్రస్తుతం ఇరాన్ స్పందనపై ప్రపంచ దేశాలు దృష్టి సారించాయి. హార్మూజ్ జలసంధి అంశం పరిష్కారం కాకపోతే పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేటి నుంచి యాసంగి
## రైతు భరోసా పంపిణీ ప్రారంభం

రాష్ట్ర వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో విస్తృతంగా సాగు జరుగుతోందని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రైతులపై వడ్డీ భారం పెరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అబద్ధాలతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. నాలుగు రోజులుగా జరుగుతున్న రైతు ఉత్సవాలు సీఎం సభతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త దిశ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## జీవన్‌రెడ్డి మంత్రి పదవి
## ఆశించడంలో తప్పు లేదు: శ్రీధర్‌బాబు

వ్యక్తం చేశారు. కేంద్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జీవన్‌రెడ్డి మనస్థాపానికి గురై ఉండవచ్చని అన్నారు. మంత్రి పదవి ఆశించడం సహజమేనని, అందులో తప్పేమీ లేదని పేర్కొన్నారు. పార్టీ తరపున ఇప్పటికే చర్చలు జరిపామని, భవిష్యత్తులో ఆయనకు న్యాయం చేస్తామని నేతలు హామీ ఇచ్చారని తెలిపారు. ఇదిలా ఉండగా జగిత్యాల జిల్లాలో రాజకీయ పరిస్థితులు వేడెక్కుతున్నాయి. జీవన్‌రెడ్డి ఈనెల 25న అనుచరులతో కలిసి పార్టీకి, తన పదవులకు రాజీనామా చేయనున్నట్టు సమాచారం. ఈ మేరకు కార్యకర్తలు, స్థానిక నాయకులతో ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించినట్టు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో మూడు నియోజకవర్గాల నాయకులతో జరిగిన భేటీ తర్వాత మూకుమ్మడి రాజీనామాలపై చర్చలు జరిగినట్టు ప్రచారం సాగుతోంది. భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై కూడా అదే రోజు స్పష్టత ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు బుజ్జగింపుల ప్రయత్నాలు ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు ఇతర నేతలు జగిత్యాలకు చేరుకుని జీవన్‌రెడ్డితో భేటీ అయ్యారు. జీవన్‌రెడ్డి తీసుకునే తుది నిర్ణయం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత్‌పై దాడి
## చేస్తాం: పాక్ మాజీ రాయబారి

ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై నగరాలను లక్ష్యంగా చేసుకుంటామని చెప్పడం సంచలనం రేపింది. సీఎన్ఎన్‌న్యూస్18 చర్చావేదికలో పాల్గొన్న బాసిత్ మాట్లాడుతూ, అమెరికా లేదా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్షంగా దాడి చేయడం తమకు కష్టమని పేర్కొన్నారు. దూరం కారణంగా సమీప లక్ష్యంగా భారత్ మాత్రమే ఉందని, అందువల్ల భారత నగరాలపై దాడులు చేసే అవకాశముందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై భారత్‌లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. శత్రుదేశంపై ప్రతిదాడి చేయలేని పరిస్థితిలో పొరుగుదేశాన్ని లక్ష్యంగా చేసుకోవడం పాకిస్తాన్ వైఖరిని బహిర్గతం చేస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు. పాకిస్తాన్‌లో దౌత్యవర్గాల్లో కూడా తీవ్రవాద ధోరణులు కొనసాగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిఘా వర్గాలు కూడా ఈ వ్యాఖ్యలను గంభీరంగా పరిగణించాయి. యుద్ధ పరిస్థితులు విస్తరించే అవకాశాల నేపథ్యంలో భారత్ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించాయి. దక్షిణాసియాలో భద్రతా పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశముందని హెచ్చరించాయి.

# అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించిన నాయకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే ): 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన దాదాపు 16 మంది లబ్ధిదారులకు సుమారు 6.00 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా రెండవ రోజు జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్ష, నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు.



**126 – జగద్గిరిగుట్ట డివిజన్...**

జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన 13 మంది లబ్ధిదారులకు సుమారు రూ.4,39,500/– ల విలువ గల చెక్కులను మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానము మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు నాగరాజులు లబ్ధిదారులకు అందజేశారు.

**127 – రంగారెడ్డి నగర్ డివిజన్....**

రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన 3 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,25,500/– ల విలువ గల చెక్కులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయి కిరణ్, శ్రీను లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే నాయకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, గత పన్నండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అందించిన నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే): పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదర భావం మరింత బలపడాలని కోరుకున్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో క్రీడల్లో విజేతలకు నేడు బహుమతుల పంపిణీ

### – క్రీడా మహోత్సవాల జాయింట్ కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– రాజ్య సభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ స్థాయిలో జరిగిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్,కోకో క్రీడల్లో విజయం సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్న క్రీడాకారులకు నేడు 22 ఆదివారం రోజున భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాయంత్రం 4 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాజీ, కేంద్ర సహాయ మంత్రి దీూ వర్మ,రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్,ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్, బహుమతి ప్రధానోత్సవం చేయనున్నట్లు భువనగిరి, క్రీడా మహోత్సవాల జాయింట్ కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రతి క్రీడాకారునికి ధ్రుపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కావున క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు మరియు యువకులు విద్యార్థులు మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తా

### :– యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి ఎండి మజాహర్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినందులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య లకు.. ఎండి మజాహర్ ధన్యవాదాలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శ గా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడతానని జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందులకు, నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా కష్టపడి పని చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమించబడ్డ ఎండి.మజాహర్ తెలియజేశారు.

## గాజులరామారంలోని మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### బి.ఆర్.ఎస్ పార్టీ ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. వీరితోపాటు సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, శివ నాయక్, ప్రసాద్, సమయ్య యాదవ్, గోపాల్, మల్లేష్, మల్లేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ దూదేకుల సంఘం కమ్యూనిటీ హాల్ లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ సందర్భంగా,ఈద్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈద్ అనేది మనల్ని సమాజానికి దగ్గర చేసుకునే కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను ఆలోచించే ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని,ఐశ్వర్యం తీసుకురావాలని, అన్ని సమాజాల మధ్య సోదరభావాన్ని మరింత బలపరచాలని కోరుకుంటునన్నారు.అందరికీ ఆనందం, ఆరోగ్యం, నిరంతర అభివృద్ధి కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగూర్ భాష,అల్లా,భాష,పీరంబి,మల్లికార్జున్, చిన్న మస్తాన్, నబీ సాబ్,రాజమయి,వి శ్రీను, డి హుస్సేన్, ఎన్ మౌలానా, అన్వర్ భాష, అఫ్జల్ పాషా, ఖాదర్ పాషా, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, బెన్ని భీమ్సేన్, మోహన్ నాయక్, తుమ్మల రాజేందర్ రెడ్డి, గర్దాస్ వెంకటేష్, కెమిడీ శ్రీనివాస్,బడుగుల ఉపేందర్ యాదవ్,జంగారెడ్డి, అయోధ్య,ప్రశాంత్ రెడ్డి, పీరంబి,సిద్ధమ్మ,పూలమ్మ, మౌలాబి,కాసింబి, రాజ్యలక్ష్మి, పర్వీన్, బిబి,తదితరులు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా రంజాన్ పండుగ.. మున్సిపల్ కార్మికులకు, నిరుపేదలకు చీరల పంపిణీ

### – యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్ వలి మున్నా



ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి ):– పవిత్ర రంజాన్ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత మేకల శివారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా దివంగత నేత బుడ్డె సాబ్ కుమారుడు యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్ వలి మున్నా ఆధ్వర్యంలో పేదలకు, మున్సిపల్ కార్మికులకు చీరలు, దుస్తులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ, రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే పండుగగా గుర్తింపు పొందిందన్నారు. నిరుపేదలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం ఆనందదాయకమని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. స్వర్గీయ షేక్ బుడేసాహేబ్ ఆశయసాధనలో భాగంగా ఆయన కుమారుడు చేపడుతున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్ వలి మాట్లాడుతూ, పేదల కోసం తన తండ్రి ప్రారంభించిన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా చీరలు, జాకెట్లు, ఇతర దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి,తెలకల మోహన్ రెడ్డి, బుర్గుల రమేష్ గౌడ్, వేణుగౌడ్, సుధాకర్ శెట్టి, జయకృష్ణ, దర్శనం వినోద్, బజారు మురళి గౌడ్,చర్ల సుధాకర్ రెడ్డి, ఆలగడ్డ శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్,రామాంతపూర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాఫిక్,ఉప్పల్ లో రియాజ్ ,మక్దూం పలువురు ముస్లిం స్నేహితుల వారి గృహాలను సందర్శించి, వారి ఆనందాల్లోభాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బికేఆర్

కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాగిల్లాపూర్ దుండిగల్ బహదూర్ పల్లి బరంపేట్ ఇందిరమ్మ కాలనీ సాయిబాబా నగర్ అపురూప కాలనీ షాపూర్ నగర్ ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బి కే ర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకొని ప్రేమ శాంతి పరస్పర సహకారం ఐక్యమత్యంతో పవిత్రమైన రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెలుగులు నింపి అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఏఆర్ సాధు యాదవ్ గజేంద్ర నర్సింహారెడ్డి, బైబడి సంతోష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పక్షపాత చర్యలపై బీజేపీ ఫైర్ - ఎంపీ ఫ్లెక్సీల తొలగింపుపై నిరసన

### ఎంపీని టార్గెట్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి -- గిరివర్ధన్ రెడ్డి డిమాండ్

### ఎంపీని అవమానించిన అధికారులకు కఠిన హెచ్చరిక -- గిరివర్ధన్ రెడ్డి గర్జన

కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే) : మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుచిత్ర సెంటర్ సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు కేవలం రెండు గంటల్లోనే తొలగించడం పై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ మెద్చల్–మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇది పూర్తిగా పక్షపాత వైఖరి. ఇతర పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా తీసుకుని తొలగించడం చాలా దురదృష్టకరం. ఇది ఎంపీ పై అవమానం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అవమానించడం కూడా. ఈ చర్యల వెనుక ఉన్న అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే బీజేపీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము" అని ఘాటుగా హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి, ఎవరి ఆదేశాలతో ఈ చర్యలు జరిగాయో వెల్లడించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంలో డిప్యూటీ కమిషనర్ కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో కట్టా కుమార్, గరిగె శేఖర్, పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమ్ రాజ్ మరియు నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



## జీడిమెట్ల విలేజ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల

### పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో ఉన్నటువంటి ఆ పరమశివుడు నీ మరియు ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం వేడుకల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి లు పాల్గొని, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## మరోసారి భక్తి భావం చాటిన నీలం మధు

**సొంత నిధులతో చిట్కుల్ లో రామ మందిర నిర్మాణం**

**శాస్త్రోక్తంగా మొదలైన శ్రీ రామచంద్రస్వామి ప్రతిష్టా వేడుకలు**

**వేద మంత్రాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : ధర్మ రక్షణే ధ్యేయంగా, భక్తి భావంతో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శ్రీ రాముని ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. తన సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీ రామచంద్రస్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కళ్యాణార్థం ఆయన చేపట్టిన ఈ శ్రీరామచంద్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగింది. మొదటి రోజైన శనివారం నీలం మధు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు గోపూజ, మందిర ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము నిర్వహించి, భక్తుల సమక్షంలో దీక్షాధారణ, రక్షాబంధన, యాగశాల సంస్కారము వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అఖండ దీపస్థాపన, వాస్తు మండపారాధనలతో ఆలయ ప్రాంగణం ముచ్చట గొలిపింది.

సాయంత్రం వేళ ప్రతిష్టా మూర్తులకు పంచవింశతి (25) కలశ స్నపనం (బింబ శుద్ధి) నిర్వహించారు. అనంతరం మూర్తులకు దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట యాగ మండప దేవతా హవనములు జరిపారు. వాస్తు, నవగ్రహ, క్షేత్రపాల దేవతలకు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో చిట్కుల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## పటాన్‌చెరు ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ఆనందోత్సాహాలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ ముస్లిం సోదరులతో అలయ్ బలాయ్ చేసుకొని పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు అల్లాహ్ స్వీకరించి, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే, పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా సమస్త ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు బి గడీల శ్రీకాంత్ గౌడ్.

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని న్యూ టౌన్ కాలనీ మరియు డి.ఎన్ కాలనీ లోని మైనారిటీ సోదరులను వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొన్న పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ,బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి మరియు ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి. మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం...

**రామాలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు నీలం మధు రంజాన్ శుభాకాంక్షలు...**

**అరుదైన ఘటనకు చిట్కుల్ గ్రామం వేదిక అవ్వడం సంతోషకరం : నీలం..**



న్యూస్ పటాన్ చెరు (వాయిస్ టుడే) : కులం, మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని, భారతీయులందరూ సోదరభావంతో మెలగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకుని చిట్కుల్ మైనార్టీ సోదరులు నీలం మధు ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక అరుదైన ఘటనకు చిట్కుల్ గ్రామం వేదికగా నిలిచింది.

నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో చిట్కుల్‌లో జరుగుతున్న నూతన శ్రీ రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాలు జరుగుతున్న వేదిక వద్ద పూజా పనుల్లో నిమగ్నమై ఉన్న నీలం మధును పవిత్ర రంజాన్ పర్వదినాని పురస్కరించుకుని స్థానిక ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూ ధర్మ సంప్రదాయాల ప్రకారం దేవాలయ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న తరుణంలో సంప్రదాయ దుస్తులలో ఉన్న నీలం మధు వద్దకు ముస్లిం సోదరులు చేరుకోవడం మత సామరస్యానికి అద్దం పట్టింది. వారిని సాదరంగా ఆహ్వానించిన నీలం మధు, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, పండుగలు ఏవైనా అవి మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రేమాభిమానాలను పెంచేవిగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకవైపు రామాలయ పునఃప్రతిష్ట జరుగుతుండగా, అదే సమయంలో ముస్లిం సోదరులు వచ్చి రంజాన్ శుభాకాంక్షలు పంచుకోవడం గంగా–జమునా తెహజీబ్‌కు నిదర్శనమని ఆయన కొనియాడారు. భక్తి మార్గాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేవాలయ ప్రాంగణంలో చోటుచేసుకున్న ఈ ఆత్మీయ కలయిక స్థానికుల్లో అమితమైన ఆనందాన్ని నింపింది. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోయే నీలం మధు తీరును గ్రామస్తులు, ముస్లిం పెద్దలు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ సోదరులు, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## యాదగిరిగుట్ట కొండపై భక్తురాలికి ప్రమాదం



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపై భక్తురాలి కాలు మీదిగా వెళ్లిన ఆర్టీసీ బస్సు. వెంటనే పోలీసులు స్పందించి భక్తురాలని ఆసుపత్రికి తరలించారు.హైదరాబాద్ నార్సింగ్ చెందిన భక్తురాలు అనిత,కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట వచ్చారు.స్వామివారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం కొండపై ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా కదిలిన ఆర్టీసీ బస్సు ఈ ప్రమాదం చోటు చేసుకు సుకుంది. కింద పడ్డ భక్తురాలు అనిత కాలు పై నుంచి వెళ్లిన ఆర్టీసీ బస్సు. ఛిద్రం అయిపోయిన భక్తురాలి కాలు. ఆస్పత్రికి తరలించారు.



## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో బీసీలకు నిధుల కేటాయింపులో తీరని అన్యాయం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ ఆగ్రహం**

హైదరాబాద్ ; మార్చి 21; (వాయిస్ టూ డే): 3లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బీసీ లకు కేవలం 4 శాతం కేటాయించడం అంటే బీసీలను అణిచివేయడమే అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ మండిపడ్డారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన అరవింద స్వామి నీ శాలువాతో సత్కరించారు. బీసీల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి జరగడం అసంభవం అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ లేదు. అంతేకాకుండా జనాభా ప్రాతిపదికన కేటాయింపులు కూడా లేవు అని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ డా.అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీలను జిల్లా కమిటీలను నూతన అధ్యక్షుడు బి అరవింద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వము బీసీలకు రావలసిన వాటాలను కేటాయించినట్లయితే త్వరలో అన్ని బీసీ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వరంగల్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జి సూరజ్, జి అనిల్, రాము, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర నగర్ డివిజన్‌లో ఘనంగా కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి : మార్చి 21(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాపిరెడ్డి నగర్ నుండి మరియు ఇతర కాలనీలకు చెందిన నివాసులు, ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 121 డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి, శ్రీధర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి మరియు కూకట్‌పల్లి నియోజకవర్గాల డివిజన్ సీనియర్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ ముగింపు సందర్భంగా మూసాపేటలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

కూకట్‌పల్లి, మార్చి 21(వాయిస్ టుడే): రంజాన్ ముగింపు సందర్భంగా ఈద్–ఉల్–ఫితర్ పండుగను ముస్లిం సోదరులు మూసాపేట ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. మూసాపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చున్ను పాషా ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి భక్తులకు భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మోసిన్, జాకీర్, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సప్పిడి భాస్కర్, పెంటయ్య, తూము వినయ్, కర్రెమ్మ, నారాయణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుదీప్ హత్యపై విచారణ జరపాలి హంతకులను అరెస్ట్ చేయాలి

**కుట్ర దారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**లేని పక్షంలో చాట్రాయ్‌లో నిరవధిక నిరసన చేస్తా**

**రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్**

విజయవాడ: మార్చి 21(వాయిస్ టుడే): అంబటి అనుదీప్ హత్య పై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేసిన రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్. శనివారం విజయవాడలో ఆయన కాపు జేఏసి కార్యాలయం లో మాట్లాడుతు నూజివీడు నియోజక వర్గంలో చా ట్రాయ్ లో కాపు కుటుంబ సభ్యుడైన అంబటి అనుదీప్ మరణం హత్యేనని మండలం అంతా ఘోషిస్తువుంటే స్థానిక స్టేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని చందు జనార్ధన్ ఆరోపించారు. చట్రాయ్‌లో అనుదీప్ యొక్క దశదినకర్మను కుటుంబం నిర్వహించిందని అంబటి అనుదీప్ కి సంతాపం



తెలుపుతూ వారి కుటుంబానికి కాపు జే ఏ సి పక్షాన సానుభూతిని తెలియ చేశారు. అనుదీప్ ది హత్యేనని చా ట్రాయ్ పోలీస్టేషన్‌లో తండ్రి అంబటి గోపాలరావు ఫిర్యాదు చేశారు.కానీ స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోలేదు. అనుదీప్ హత్యపై మండల నాయకత్వం,మరియు జనసేన నాయకులు జగన్ రాష్ట్ర కాపు జే ఏ సి నాయకత్వం సంఘటన పై వివరించగా బుధవారం వెంటనే 3 గంటలకు అనుదీప్ నివాసానికి వెళ్లడం జరిగింది.కాపు కుటుంబ సభ్యులు మండల నాయకత్వం 300 మంది రావడం వారందరి ఆవేదన వినడం సమావేశం జరపడం జరిగింది.

అనుదీప్ తండ్రి మాట్లాడుతూ తన కుమారుడిని హతమార్చారని,పోలీస్ యంత్రాంగం పూర్తిగా నేరస్తులకు వంత పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే బాటలో అక్కడ ఉన్న అందరూ స్పష్టం చేయడం జరిగింది.

అనుదీప్ హత్య పై సమగ్ర దర్యాప్తు చేయాలి దోషులను కఠినంగా శిక్షించాలి. నేరస్తులకు వంత పాడిన స్టేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి కుట్రలో భాగస్తులను అరెస్ట్ చేయాలని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ నేడు డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ అంశాలపై వెంటనే చర్యలు తీసుకొపోతే రాష్ట్ర కాపు జే ఏ సి చా ట్రాయ్ లో నిరవధిక నిరసన కార్యక్రమం చేపడుతుందని ప్రకటించారు

# ముధోల్ నియోజకవర్గానికి 70 కోట్ల నిధుల మంజూరు

## సి. సి. రోడ్లు డ్రైనేజీకి 17 కోట్ల నిధులు

### గ్రామ గ్రామన సర్పంచ్‌లకు, నాయకులకు ఒకే సారి ప్రొసీడింగ్స్ అందజేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 21: ముధోల్ నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన కోటాలో 70 కోట్ల నిధులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గం లోని ఆయా గ్రామాల సర్పంచులకు కుంటాల 20 లక్షలు, బుజ్జూర్ 45 లక్షలు, మలేగం 22 లక్షలు, కరెగాం 6 లక్షలు , కనకపుర్ 12 లక్షలు, , సుంక్లీ 9 లక్షలు ఎఎ రోడ్డు, పొలం బాటలో 15 లక్షలు, కిస్టాపుర్ 19 లక్షలు, ఓలా 5 లక్షలు, చింతల బోరి 1కోటి , దేగం 15 లక్షలు, మంజీరీ 12 లక్షలు, అంతర్ణి 5 లక్షలు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. పొలం బాట ద్వారా 8 కోట్ల రూపాయల నిధులు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలకు, అంగన్వాడి భవనాలకు 45 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడితే సమస్యల పరిష్కారం అవుతుందన్నారు. సర్పంచులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పలుమార్లు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇస్తామని ఈసారి బడ్జెట్లో తెలియజేయడం శుభ సూచకమన్నారు. 28ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గత సంవత్సరం గ్రామాల అభివృద్ధికి 100 కోట్ల రూపాయల నిధులు తేవడం జరిగిందని, ఈసారి 70 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండితరావు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచుల సంఘం తరపున కృతజ్ఞతలు చెబుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌తోనే మైనారిటీల సంక్షేమం

### మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు నల్లమోతు సిద్దార్థ రంజాన్ శుభాకాంక్షలు

మిర్యాలగూడ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే): బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు. నల్లమోతు సిద్దార్థ వెంట తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, ఫణి కుమార్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన మరియు ర్యాలీ

### యం ఎఫ్ ఎఫ్ దమయంతి

సైదాపూర్ (వాయిస్ టుడే) సైదాపూర్ మండలం లోని గొడిషాల గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పంట పరిశీలన చేస్తూ ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటితేనే పురుగుమందులు పిచికారి చేయాలని,అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరాదని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, కషాయాలు వాడాలని ,పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగుమందులను మరియు కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు .రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, . పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు , దమయంతి , సాయికిరణ్, జితేందర్ ,తిరుపతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మేలు బడ్జెట్

### నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 21: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమావేశాల్లో మార్చి 20వ తేదీన బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ఈ బడ్జెట్ అన్ని వర్గాల మేలుకోరేలా ఉంది మహిళా సాధికారత,రైతుల అభ్యున్నతి, మరియు ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోటి యాభై లక్షల కుటుంబాలకు ఉచితంగా ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం, అర్హులైన వారికి రాష్ట్రంలో అన్ని రకాల వారికి రెండు లక్షల పెన్షన్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షన్ అగరకు నగదు రైతు వైద్యం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి ప్రయోజనాలు ఉన్నాయి అలాగే డాక్వా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఈ నిర్ణయంతో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్య చేపట్టింది. 18 ఏళ్లు పైబడిన 61 ఏళ్లు దాటిన మహిళలను కూడా డాక్ట సంఘాల్లో చేర్చుకోవాలని ప్రభుత్వ సూచించింది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో వచ్చే జూన్ 2 నెల నుంచి ప్రారంభించనున్నరు కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి దురదృష్ట శాత్తు చనిపోతే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తారు. పేద ధనిక అనే తేడా లేకుండా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా అందించే విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అన్ని రకాల వారికి మేలు జరుగుతుందని నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ అన్నారు.



## డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శాలువాతో సత్కారం

### రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 21: శనివారం రంజాన్ పండుగ (ఈద్–ఉల్–ఫితర్) సందర్భంగా భైంసా మండలోని దేగాం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి ముస్లిం సోదరులకు శాలువాతో సత్కరించారు.ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఉపవాస, ధ్యాన, దానధర్మ కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సహోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని సంఘం నాయకులు కొనియాడారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, సామరస్యం నింపాలని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ముస్లిం సమాజానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యుజన సంఘం నాయకులు వాగ్మారే కపిల్ వాగ్మారే సిద్దోధన్, నాగభూషన్, వాగ్మా రే మహేందర్, తదితర నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా : జడ్చర్ల, మార్చ్ 21: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్, జడ్చర్ల, కావేరమ్మపేట ప్రాంతాలలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ సోదరభావం, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగ అందరికీ శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా మైనార్టీ సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## యాదాద్రి భక్తులకు పాద సేవ

### యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాదాచార్లకు వేసవికాలం ఇబ్బందులు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట కొండపైకి నడుచుకుంటూ వెళ్లే భక్తులకు కష్టాలు చూడలేక ఒక భక్తుడు గౌరయిపల్లి గ్రామస్థుడు రామచంద్రారెడ్డి అనే అతను అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. అలాగే కొండ పైకి వెళ్ళే భక్తులు ఈ ఎండ తీవ్రంగా ఉంటుందని భావించి తన వంతు సహాయంగా మరియు ఇంకొందరి భక్తుల సహాయంతో కాలి బియ్యం బస్తాలను సేకరించి దారి గుండా వేశాడు. గోపురం మెట్ల ధారీ నుండి కొండపైకి బస్త లను పరచుకుంటూ వెళ్ళాడు భక్తుల సౌకర్యార్థం తన ఉడత భక్తిని చాటాడు. అందుకు మెట్లదారిలో వచ్చే భక్తులు మెచ్చుకొని దన్యవాదాలు తెలుపుకున్నారు.



## పేదలకు అండగా సీఎంఆర్

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ : పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ వారికి లబ్ధి చేసేందుకే సి ఎం ఆర్ ఎఫ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు శనివారం నాడు నర్సాపూర్ లోని తన నివాసంలో పలు మండలాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఈ పథకం వరం లాంటిదని ఆమె అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అన్నదానం.. మహాదానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 21: ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామంలో అంజన్న భిక్ష కార్యక్రమంలో మిగిలిపోయిన పులిహోర పప్పును సేకరించి లోకేశ్వరం మండలం మోహల గ్రామ పరిధిలో గల ఇటుక బట్టీలలోని కార్మికులకు ధర్మోరాలోని నిరుపేద కార్మికులకు దాదాపు 60 మందికి ఫుడ్ బ్యాంక్ భైంసా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు అన్నదానం చేయడం జరిగింది.



## రంజాన్ పండుగ వేళ ఆమ్ ఆద్మీ పార్టీ నేతల 'అలైబలై'

### – తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ నివాసంలో వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 21: నిర్మల్ పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ (ఎ ఎ పి) ముఖ్య నాయకులు శనివారం ఉదయం పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, ఆత్మీయంగా 'అలైబలై' తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, పండుగలు మనుషుల మధ్య సోదరభావాన్ని మరియు ఐక్యతను పెంపొందిస్తాయని, ఆమ్ ఆద్మీ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసం ఇలాగే కలిసికట్టుగా పనిచేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బైండ్ల శ్రీనివాస్ (నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్), సిహెచ్ వినోద్ కుమార్ (నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ), అబ్దుల్ సాదిక్ (నిర్మల్ జిల్లా ట్రెజరర్), వసంతరావు (నిర్మల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్), రాజు మరియు ఇతర పార్టీ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలో పాల్గొన్నారు.



## సైదాపూర్ యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ముత్యాల మల్లేష్ యాదవ్ ఎన్నిక

**పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక పట్ల యాదవుల హర్షం**

సైదాపూర్(వాయిస్ టుడే ):యాదవ సంఘం సైదాపూర్ మండల కమిటీని శనివారం పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు యాదవ సంగం నాయకులు తెలిపారు. సైదాపూర్ యాదవ్ సంఘం మండల అధ్యక్షుడిగా పెరుకపల్లే గ్రామానికి చెందిన ముత్యాల మల్లేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా ఆసరి రాజు,దుమ్మాల కొమురయ్య,సహాయ కార్యదర్శులుగా భాషవేని కిరణ్,బండి రమేష్,కోశాధికారి మాదం స్వామి,సలహాదారులుగా మండల కొమురయ్య,భాషబోయిన రవీందర్,కార్యవర్గ సభ్యులు నలువల రాజు,బావు రాజయ్య,కాశవేణి రవీందర్,పిల్లి కొమురయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు..యాదవ సంఘం సమస్యలపై,యాదవ సంఘం అభివృద్ధి,హక్కుల సాధన కోసం కోసం పాటుపడతానని అధ్యక్షులు ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బావు తిరుపతి తెలిపారు. యాదవులు రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.యాదవ సంఘం మండల స్థాయి కమిటీని పూర్తిస్థాయిలో వేసిన సందర్భంగా యాదవులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట ,మార్చి 20: (వాయిస్ టుడే ప్రతినిధి): ముస్లిం సోదర, సోదరీమణులకు ( కుటుంబ సభ్యులు) రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు భారీ నీటి పారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్దం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా సామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.

## రంజాన్ పర్వదినం సోదర భావానికి ప్రతీక

**– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-21 వాయిస్ టుడే : రంజాన్ పండుగను పురస్కరించుకుని సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రం లో శనివారం ముస్లిం మైనార్టీ నాయకులు, ఇళ్లకు వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్ప విషయం అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో అన్ని మతాలవారు సోదర భావంతో కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్,సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్,శ్రీగిరి శ్రీనివాస్, లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



## ఎండాకాలం దృష్ట్యా తాగునీటి సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు

**– మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-21 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈ ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకుని సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు త్రాగునీరు ఎలాంటి లోటు లేకుండా చేయాలని ఎనిమిదో వార్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్కన వాటర్ ట్యాంకు పైకి వెళ్లే పైప్ ద్వారా లీకేజ్ ఉన్నందున కౌన్సిలర్ చింతల రాజు తో కలిసి ట్యాంక్ పైకి ఎక్కి మున్సిపల్ వాటర్ సప్లై వారిని కమిషనర్ త్వరగా రిపేరు చేయాలని ఆదేశించిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ జరిగినది అలాగే దుబ్బులపల్లి లోని బావిని కూడా సందర్శించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని బావిలో ఏ జంతువులు గాని మరి ఏ ఇతర వస్తువులు ఏమి పడకుండా దాని చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చింతల రాజు తో పాటు వాటర్ సప్లై సిబ్బంది ఉన్నారు..

# దోచుకునేందుకు పంచుకునేందుకే కాంగ్రెస్ బడ్జెట్

**– అన్ని రంగాలను విస్మరించిన లోపబూయిష్టమైన మోసపూరిత బడ్జెట్**

**– మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్**



సూర్యాపేట, మార్చి 21(వాయిస్ టుడే ప్రతి నిధి.). తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాకంటకమైందని లోప బూయిష్టమైందని అంకెల గారడి చేశారు తప్ప ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ లేదని మాజీ రాజ్యసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను నిలువునా మోసం చేస్తూ రూపొందించిన బడ్జెట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్, ఫ్యూచర్ సిటీ పేరుతో కమీషన్లు తీసుకునేందుకు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయానికి, పేద బడుగు బలహీన వర్గాలతో పాటు యువత ఉపాధి కల్పనకు ఎలాంటి నిధులు కేటాయించలేదని ఏ వర్గానికి కూడా ఈ బడ్జెట్ న్యాయం చేయలేదన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలకు కూడా నిధులు లేకుండా చేసి ప్రజలను వంచించే బడ్జెట్ను కాంగ్రెస్ పార్టీ పెట్టిందన్నారు. బీసీలకు -42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని బడ్జెట్లో బీసీలకు ఏటా 20వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మూడు బడ్జెట్లకు 60వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.12వేల కోట్లు పెట్టి చేతులు దులుపుకుందన్నారు. యువతను, విద్యార్థులను నిలువునా మోసం చేశారని రైతులకు రైతు భరోసా 15 వేలు ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదన్నారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్ను మా రాజకీయ జీవితంలో ఎప్పుడు చూడలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని మూడేళ్ళు అయిందని ఇక ఉన్నది రెండు బడ్జెట్లు కాబట్టి వచ్చినవన్ని దోచుకుందాం పంచుకుందాం అన్న రీతిలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇక్కడ ప్రజలకే దిక్కు లేదు అంటే రాహుల్ గాధీకి వెయ్యి కోట్లు ఇస్తామంటున్నాడని ఈ బడ్జెట్ను బీఆర్ఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ పేరుతో ప్రజలను మరోసారి మోసగించిందన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మరిచిందన్నారు. లిబీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రూ. 12వేల కోట్లు మాత్రమే కేటాయించిన ఈ ప్రభుత్వం బీసీలను ఏ విధంగా ఉద్దరిస్తుందో తేలిపోయిందన్నారు. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదని బీసీలకు మాయ మాటలు చెబుతూ మరోసారి మోసం చేసిన మిమ్మల్ని బీసీలు ఎన్నడు క్షమించరని అన్నారు. వ్యవసాయ రంగంతో బాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించారన్నారు. ఇందిరమ్మ భీమా అని పెట్టారని ఇందిరమ్మ ఇళ్ళకే దిక్కులేదని, రైతులకు బోనస్. గిట్టుబాటు ధర, పెన్షనర్లకు పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, విద్యార్థినీలకు స్కూటీల ఊసే లేదన్నారు. యువతను, మహిళలను, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ తరపున దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ మోసాన్నిఎండగడుతామన్నారు.ఈ సమావేశంలో ఆత్మకూర్.ఎస్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మల్టీ జోన్ - I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 21( వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కు విచ్చేసిన మల్టీ జోన్ - I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఐజీపీ సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా పోలీస్ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించి, సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతం గా పని చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో 5ఎస్ లో బాగంగా రికార్డుల నిర్వహణ ను సక్రమంగా ఉంచాలని, జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్ పై దృష్టి సారించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక”లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వెంకటేశ్వర్లు, రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్, పాల్గొన్నారు.




## రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలి..**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీ రాముల సంజన.**

సిరిసిల్ల, మార్చి 21 (వాయిస్ టుడే) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యం లో సిరిసిల్ల పట్టణం లో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యా వ్యతిరేకమైనదని బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీ రాముల సంజన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే విద్యార్థులకు సకాలం లో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు వస్తాయని ఎదురు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ లను మర్చి పోయిన పరిస్థితి ఉంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9 వేల కోట్ల కు పైగా పెండింగ్లో బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న దానిపైన ఎలాంటి ప్రస్తావన అసెంబ్లీ సమావేశాలలో లేదు కావున తక్షణమే రాష్ట్ర బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేవతి, శ్రావ్య, శరణ్య, విక్రమ్, మనోజ్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచి: ప్రణవ్

**– విధ్వంసం నుండి వికాసం వైపు బడ్జెట్.**

**– అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా కేటాయింపులు.**

**– బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



హుజురాబాద్ మార్చి 21 (వాయిస్ టుడే): శుక్రవారం నాడు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా,పదేళ్ల విధ్వంసం తర్వాత వికాసం కలిగించేలా ఉందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి,మౌలిక సదుపాయాలు,ఆరు గ్యారెంటీలు అమలయ్యేలా బడ్జెట్ లో రూపొందించారని,కొత్తగా కుటుంబానికి జీవిత బీమా అందిస్తున్నామని ఇది చాలా వరకు పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఆదివారం నుండి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు.

## కెనాల్ డ్యూటీలో లస్కర్ మృతి

**కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆవేదన**



చిగురుమామిడి, మార్చి 21 (వాయిస్ టుడే ): విధి నిర్వహణలో ఉన్న సమయంలోనే లస్కర్ ఉద్యోగి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య (55) చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూర్--పీచుపల్లి గ్రామాల మధ్య ఉన్న కెనాల్ కాల్వ వద్ద లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతనితో పాటు తాళ్ల అనిల్ కూడా అదే డ్యూటీలో ఉన్నాడు. ప్రతిరోజులానే శుక్రవారం రాత్రి ఇద్దరూ అక్కడే విధుల్లో భాగంగా ఉండి, చెట్ల కింద నిద్రపోయారు. అయితే, శనివారం తెల్లవారుజామున అనిల్ లేచి చూడగా మల్లయ్య కనిపించకపోవడంతో ఆందోళన చెందాడు. వెంటనే పరిసర ప్రాంతాల్లో వెతకగా సమీపంలోని గూడ తిరుపతి పొలంలో మోటారు వద్ద మల్లయ్య మృతదేహం కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని రోదనలు మిన్నంటించాయి. మల్లయ్య చిన్న కుమార్తె జంగపల్లి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుండెపోటు లేదా ఇతర కారణాలతో మృతి జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఇదిలా ఉండగా, పేద కుటుంబానికి చెందిన మల్లయ్య మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందుల్లో పడింది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా, లస్కర్ ఉద్యోగులు విధులు నిర్వహించే ప్రదేశాల్లో కనీస వసతులు కూడా లేకపోవడం గమనార్హం. రాత్రివేళ చెట్ల కిందనే నిద్రించాల్సిన పరిస్థితి ఉందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతూ, కూలీ వర్గాల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.



## శ్రీ సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లందకుంట మార్చి 21 (వాయిస్ టుడే): అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అలాగే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడిత ల ప్రణవ్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు ఆలయ చైర్మన్ రామారావు. మంత్రులకు శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను ఆలయ చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది. శ్రీరామనవమికి కరీంనగర్ ఇన్చార్జి మంత్రి ని అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ని రావాల్సిందిగా కోరడం జరిగింది అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు, కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్,మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం

**17 మంది భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి**

**రాజకీయ దురుద్దేశ్యాలు లేకుండా ప్రజలకు న్యాయం**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.. పాల్గొన్న కుడా చైర్మన్,కలెక్టర్**



హనుమకొండ,వాయిస్ టుడే: అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం..అభివృద్ధి కార్యక్రమాల వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం కారణంగా ఇళ్లను కోల్పోతున్న భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను శనివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ఎమ్మెల్యే డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందజేశారు.

భద్రఖాళీ ఆలయ అభివృద్ధి అనేది చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన అంశమని,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం చేపట్టడంతో కొన్ని కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోతున్న నేపథ్యంలో వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సుమారు 17 కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్థలాలను అప్పగించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రజలు ముందుకు వస్తే ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. 17 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఇళ్లను కోల్పోతున్న ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం మాత్రమే కాకుండా ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలను కూడా కల్పింపించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎటువంటి రాజకీయ దురుద్దేశ్యాలు లేకుండా ప్రజలకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా కొనసాగిస్తూ ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి,కుడా పీవో అజిత్ రెడ్డి,కార్పోరేటర్ దేవరకొండ విజయ సురేందర్,మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా అనయ్,తదితరులు పాల్గొన్నారు.

## అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత..

**పర్యావరణ సంరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు**

**ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం**



హనుమకొండ,వాయిస్ టుడే: అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని,ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ,హనుమకొండ జిల్లా,ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్తంగా శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా అటవీ శాఖాధికారి బి.లావణ్య ఫారెస్ట్ కాంప్లెక్స్ సుబేదారి నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. మట్టి పాత్రల్లో నీరు,ఆహారం ఉంచడం ద్వారా పక్షులు,జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి.మయూరి,ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు,చెలుపూరి శ్యామ్ సుందర్,పిట్టల రవి బాబు,కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక,జిల్లా అటవీ శాఖ సిబ్బంది,జూపార్క్ సెక్షన్ ఆఫీసర్లు సూరిదాస్,శివకుమార్,బీట్ ఆఫీసర్లు శారద,శ్వేత,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు

**వేడుకలలో పాల్గొన్న చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్**



తొర్రూరు, మార్చి 21 వాయిస్ టుడే : తొర్రూర్ మున్సిపల్ పరిధిలోగల ఈద్గా లో తొర్రూరు మండల ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు.



## మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

**వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు**

మైనార్టీల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పలువురు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ క్రమశిక్షణ,దానగుణం,సోదరభావానికి రంజాన్ పండుగ ప్రతీక అని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ చివరి రోజు పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడుపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈద్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు.

రంజాన్ కానుకగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని,రంజాన్ పర్వదినాన ఆ కుటుంబాన్ని కొత్త ఇంటిలోకి పంపడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు,పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు చర్యలేవి..?

**కేజీవీల్స్ ట్రాక్టర్లతో కోట్ల విలువైన రహదారులు ధ్వంసం**



చిగురుమామిడి, మార్చి 21 (వాయిస్ టుడే): కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన తారు రోడ్లు కేజీవీల్స్ ట్రాక్టర్ల బారిన పడి వేగంగా దెబ్బతింటున్నాయి. రహదారి భద్రతపై సంబంధిత శాఖల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె, ముదిమాణిక్యం, నవాబుపేట తదితర గ్రామాల్లో ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలకు అనుగుణంగా ఇటీవలే కోట్ల రూపాయల వ్యయంతో కొత్త రహదారులు నిర్మించారు. అయితే ఏడాది గడవకముందే ఈ రోడ్లు కేజీవీల్స్‌తో నడిచే ట్రాక్టర్ల కారణంగా దారుణంగా ధ్వంసమవుతున్నాయి.

వ్యవసాయ పనుల కోసం వినియోగించే కేజీవీల్స్‌కు అమర్చిన ఇనుప పట్టీలు తారు రోడ్ల ఉపరితలాన్ని చీల్చి గోతులు పుట్టిస్తున్నాయి. సాధారణంగా ఈ కేజీవీల్స్‌ను పొలాల్లోనే ఉపయోగించి, పనులు పూర్తయ్యాక వాటిని తీసివేసి సాధారణ టైర్లతో రోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ కొందరు ట్రాక్టర్ యజమానులు అదనపు శ్రమ, ఖర్చు తప్పించుకోవాలనే ఉద్దేశంతో నేరుగా కేజీవీల్స్‌తోనే రోడ్లపైకి రావడం తీవ్ర సమస్యగా మారింది.

ఈ ఇనుప చక్రాల ధాటికి తారు రోడ్లపై గారెలు పడుతూ ప్రయాణానికి అనర్హంగా మారుతున్నాయి. ఒకసారి కేజీవీల్స్‌తో ట్రాక్టర్ ప్రయాణిస్తే పదేళ్లు నిలవాల్సిన రహదారి రెండేళ్లకే పాడైపోతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్‌లో వందలాది ట్రాక్టర్లు ఇదే విధంగా రోడ్లపై సంచరిస్తుండటంతో నష్టం మరింత పెరుగుతోంది. ఇలాంటి చర్యలు చట్టవిరుద్ధమైనవైనా, రవాణా శాఖ, ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేజీవీల్స్‌తో రోడ్లపైకి వచ్చే వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించే నిబంధనలు ఉన్నప్పటికీ, అమలు లోపం స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తుండటంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుండగా బాధ్యత వహించాల్సినవారు మౌనంగా ఉండడం దురదృష్టకరం అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ, రహదారుల శాఖ, పోలీసులు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకుని రహదారులను రక్షించాలని, కేజీవీల్స్ వినియోగంపై నియంత్రణలు కఠినంగా అమలు చేయాలని వాహనదారులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామీణ రహదారుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## ఈద్గా అభివృద్ధి - మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం సన్మానం

జమ్మికుంట మార్చి 21 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గల జామే మస్జిద్ ఈద్గానందు రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ ఈద్గా యొక్క గద్దె కూలిపోయే దశలో ఉండగా దానిపై తక్షణమే స్పందించి మా యొక్క కౌన్సిలర్ తన సొంత ఖర్చులతో నూతన గద్దెను నిర్మించిన తనను మేము ఎప్పటికీ మర్చిపోమని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులో ఎగిత సుజాత అశోక్ దంపతులు మరిన్ని అత్యున్నత పదవులు అవరోధించారని ముస్లిం కులస్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు మతిన్, యూసఫ్ , అన్వర్, మహబూబా అలీ, అంజత్, అఫ్జల్, గౌస్ ఖాన్, యాకూబ్ లతో పాటు ఆబాది జమ్మికుంటకు చెందిన ముస్లిం సోదరులు అందరూ పాల్గొన్నారు.



## చెత్త ను రోడ్డుపై వేస్తున్న షాపు యజమానులకు 5,000 పైచిలుకు జరిమానా

సిరిసిల్ల, మార్చి 21 (వాయిస్ టుడే) సిరిసిల్ల పురపాలక సంఘం పరిధి లోని పెద్ద బజారు ప్రాంతాల్లో కొంత మంది వ్యాపారులు, ప్రజలు ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే చెత్తను పురపాలక సంఘం చెత్త బండికి ఇవ్వకుండా రాత్రి వేళల్లో రోడ్ల పై వేస్తున్నట్లు గమనించబడిందని మున్సిపల్ అధికారులు అన్నారు. ఈ చర్యలు నగర శుభ్రతకు విఘాతం కలిగించడంతో పాటు ప్రజారోగ్యానికి హానికరంగా ఉండటంతో, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చెత్తను రోడ్డుపై వేస్తున్న షాపు యజమానులపై ఒక్కొక్కరికి రూ. 5,000 పైచిలుకు జరిమానాలు విధించడం జరిగిందని, ఈ ప్రత్యేక డ్రైవ్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈలాంటి డ్రైవ్ లు భవిష్యత్తులో కూడా జరుగుతాయాని వ్యాపారులు, ప్రజలు తమ చెత్తను నిర్దేశించిన సమయాల్లో పురపాలక సంఘం చెత్త వాహనాలకు మాత్రమే అందజేయాలని కోరారు. పట్టణ శుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**ప్రతి వర్గానికి సమాన న్యాయం అందించే దిశగా ప్రభుత్వం కృషి**

**రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నియోజకవర్గంలోని కాజీపేట 63వ డివిజన్‌లోని ఈద్గా మైదానం,6వ డివిజన్ పరిధిలోని బొక్కలగడ్డ ఈద్గా మైదానాలలో జరిగిన ప్రార్థనలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ లతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం సహనం,దానధర్మాలు,సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ సమాజంలో ఐక్యత మరింత బలపడాలని నాయిని ఆకాంక్షించారు. ముస్లిం సోదరుల విద్య,ఉపాధి,ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,ప్రతి వర్గానికి సమాన న్యాయం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని నాయిని రాజేందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ చైర్మన్లు సిరిసిల్ల రాజయ్య,డాక్టర్ రియాజ్,కార్పొరేటర్లు సయ్యద్ విజయ శ్రీ రజాలీ,జక్కుల రవీందర్ యాదవ్,మైనార్టీ నాయకులు అజ్గర్,షాహిద్,షాకీర్,తబ్బు,ఖలీల్,స్థానిక అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ లను దొంగిలించి దహనం చేసినవారిపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్ ( వాయిస్ టుడే) మార్చి 21: వరంగల్ నగరం లో ఫ్లెక్సీ దొంగతనం, దహనం పై, మంత్రి కొండా సురేఖ కి శుక్రవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్, 34డివిజన్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీనివాసరావు సంయుక్తంగా ఫిర్యాదు చేసారు. వివరలలోకి వెళ్తే ఉగాది సందర్భంగా, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషాశ్రీనివాస్ ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి , ఇసుక అడ్డా ఎస్ బి ఐ దగ్గర,సి యం.ఫోటో, మంత్రి కొండా సురేఖ మురళీధర్ లతో కూడిన పెద్ద ఫ్లెక్సీ లు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం మంత్రి నగర పర్యటనకు వస్తున్న సందర్భంగా గురువారం అర్ధరాత్రి ఫ్లెక్సీ లు ఎత్తుకుపోయి తగల బెట్టిన దుశ్చర్య పై, గతం లో కూడా చాలా సందర్భాలలో ఫ్లెక్సీలు దొంగతనానికి గురైఐ నవని,మిల్స్ కాలనీ పోలీసులకు రాతపూర్వకంగా శామంతుల శ్రీనివాస్, చిట్టీమల్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేసారు. అదే సమయంలో ఖిలవరంగల్ ఈద్గా ప్రార్థనలో వున్నా మంత్రి సురేఖ కు ఫ్లెక్సీ దొంగతనం విషయం తీసుకువెళ్లడడం తో మంత్రి సురేఖ స్థానిక మిల్స్ కాలనీ సి ఐ కీ వెంటనే చర్యలు తీసుకోవాలని నిందితులను వదిలిపెట్టొద్దని, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



## తొర్రూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

తొర్రూరు, మార్చి 21 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లే ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ , వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్ 16 వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ సంయుక్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలుపుతూ గత ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని వెంకటాపురం రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ఈద్గాలో 9-30 సమయంలో ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర నమాజ్ కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు 8 గంటల ప్రాంతంలో ఈద్గాకు చేరుకొని కమిటీ ఏర్పాటు చేసిన సమయానికి నమాజును చేయడం జరిగిందని తెలుపుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఒక నెల ఉపవాసాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఐదు పూటలు మసీదులో నమాజులను చదవడం జరిగిందని తదనంతరం ఈద్-ఉల్-ఫిదర్ పండుగ నమాజును ఎంతో నిష్టతో ప్రార్ధనను చేసుకోవడం జరిగిందని, నమాజ్ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకోవడానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు,మున్సిపల్ శాఖ కమిషనర్ శ్యాంసుందర్,స్థానిక పోలీస్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమినుల్ ఇస్లాం, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ ఇజాస్, మహమ్మద్ అబ్దుల్ గని, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ జలీల్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జలీల్, మహమ్మద్ నదీమ్ పాషా, మహమ్మద్ యూసుఫ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ రషీద్ వీరితోపాటు వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాకులపల్లిలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి

ఝరాసంగం (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా నాఫెడ్ ఆధ్వర్యంలో మార్కుఫెడ్ వారి సమన్వయంతో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి. గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన శనగల మద్దతు ధర క్వింటాలకు రూ. 5875 అని తెలిపారు. రైతులు దళారుల వద్దకు వెళ్లి మోసపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తమ ధాన్యాన్ని తీసుకువచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశం , ఏడాకులపల్లి గ్రామ రైతులు శ్రీనివాస్ , సంగారెడ్డి , బద్రి వెంకట్ , బీరప్ప , పోలీస్ నాగేశ్వర్ , గొల్ల బస్వారాజు , చాకలి వెంకన్న , సొసైటీ సీఈఓ శ్రీశైలం. తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల రైతులు కూడా హాజరై శనగల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.

## బడ్జెట్‌లో పెండింగ్ బిల్లులు పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణం

### తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరసింహా రవీందర్

మక్తల్, వాయిస్ టుడే ప్రతినిధి: 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2%. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు విటన్నిటి కోసం సరిపోకపోవచ్చు . అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదు గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు.అసలు్రా=జ, ణూా పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణం. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18% కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేస్తుంది. లిఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలి . ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలి. ఆ నిధులకు మరికొన్ని జోడించాలి. తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, ణూా లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు. ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది.ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

నాగార్జునసాగర్, (వాయిస్ టుడే) : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దవూర మండల కేంద్రంలోని పోతునూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల నిర్వహించిన ఒక క్రమంలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ రంజాన్ తోఫా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసం ముగింపు వేడుకలను ఈదుల్ పీతర్ పర్వదినంగా ఘనంగా నిర్వహించుకుంటారు. ఈదుల్ పీతర్ విశ్వాసం త్యాగం, ఐక్యతకు నిదర్శనం, మీ నెల రోజుల ఉపవాస దీక్షలు ఫలించి శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని, పరమత సహనం పాటించి కుల మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండి దేశ ఐక్యతకు పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాహోపాధ్యాయులు బురుగు రామ్మూర్తి, షేక్ మైహాజాబి, గులాం అంజద్, అంజు ఆరా మరియు బేబీలత పాల్గొన్నారు.

# నేడు అంగరంగ వైభవంగా శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం

### హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహణ
### ప్రపంచ రికార్డు సృష్టించనున్న ఘట్టం
### స్వచ్ఛందంగా తరలి వస్తున్న ఆర్యవైశ్యులు
### విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త.



తొర్రూరు, మార్చి 22 వాయిస్ టుడే : హైదరాబాద్ ఎల్ బీ స్టేడియం మరో అద్భుత చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది అని నేడు 22న ఆదివారం ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు సౌజన్యంతో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. దాదాపు 30 వేల మంది వైశ్యులు ప్రముఖ కవి చింతల శ్రీనివాస్ రచించిన 102 చరణాలతో కూడిన వాసవీ పారాయణాన్ని సామూహికంగా ఆలపించనున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇన్ని వేల మంది ఒకే స్వరంతో పారాయణం చేయడం ప్రపంచరికార్డు కానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఘనతను రికార్డు చేయడానికి గిన్నీస్ ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక , సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆర్యవైశ్యులందరినీ ఒక్కతాటిపైకి తేవడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త వెల్లడించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని ఆమె కోరారు. శనివారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త నేతృత్వంలో జరగనున్న ఈ ధార్మిక, సామాజిక కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ముఖ్య అతిథులుగాహాజరవుతున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇందులో పాల్గొంటున్నారు. ఏఐసీసీ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్, ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి టీజీ భరత్ గౌరవ అతిథులుగా పాల్గొంటున్నారు. అధికారులు జయేశ్ రంజన్, సి.హెచ్. ప్రియాంక, వేముల శ్రీనివాస్, ఆర్ వీ కర్ణన్ లు ప్రత్యేక అతిథులుగా హాజరవుతున్నారు. 16 మంది పీఠాధిపతులు ఈ కార్యక్రమంలోభక్తులనుద్దేశించి మాట్లాడనున్నారు. అనేక సంఘాల భాగస్వామ్యం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్), ఫెడరేషన్ ఆవోపాస్ ఆఫ్ ఇండియా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ లాంటి అనేక వైశ్య సంఘాలు, సేవా సంస్థలు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీలు శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవంలోపాలుపంచుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటకల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ఈ మహోత్సవానికి స్వచ్ఛందంగా వస్తున్నారని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు గౌరవాధ్యక్షులు బెల్లి శ్రీధర్ తెలిపారు. ఈమహోత్సవానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. అయితే హాజరు కాదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వేలాది మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెల్లడించారు. వారి కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. గాయని కల్పన ప్రత్యక్షంగా వాసవీ పారాయణాన్నిఆలపించనున్నారని రంజని సిస్టర్స్ భజన్ జామింగ్ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలనుఈవేదికపైప్రదర్శించనున్నారన్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు ఇద్దరు మహిళల దుర్మరణం

ఇల్లెందు: ఆటో, కారు ఢీకొనడంతో ఇద్దరు మహిళలు దుర్మరణం చెందడంతోపాటు ఐదుగురుకి తీవ్రగాయాలైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. కారేపల్లి మండలం చీమలపాడు సమీపంలోని బోటితండాకు చెందిన ఆరుగురు మసివాగులోని బంధువుల ఇంటికి నిద్రకు ఆటోలో బయలుదేరారు. ఇల్లెందు-పాకాల రహదారిపై మసివాగు సమీపంలోకి రాగానే పిల్లలమర్రి వద్ద ఎదురుగా ఇల్లెందు వైపు వస్తున్న కారు ఆటోను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బానోతు లక్ష్మి (40), గుగులోతు స్వప్న (35) అక్కడికక్కడే మృతి చెందారు. బానోతు ప్రేమ్, వీణ, బానోతు విజయ, బానోతు వనజ, బి. మనోజ్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్సులో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని సీఐ సురేశ్ సందర్శించి, విచారణ చేపట్టారు.



## మద్యపాన నిషేధం విధిస్తూ ఏకగ్రీవ తీర్మానం

చర్ల: మండలంలోని పెదమిడిసిలేరు గ్రామపంచాయతీలో మద్యపాన నిషేధం విధిస్తూ పంచాయతీ పాలకవర్గం శనివారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. గ్రామ సర్పంచ్ సుహాసిని అధ్యక్షతన పాలకమండలి సమావేశాన్ని నిర్వహించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి నుంచి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి పరిస్థితుల్లో మద్యం విక్రయించొద్దని పాలకమండలి సూచించింది. ఈ విషయంపై ఆదివాసీ మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ అభయ వేంకటేశ్వర స్వామి కల్యాణం



ఖమ్మం కార్పొరేషన్: నగరంలోని శ్రీ అభయ వేంకటేశ్వర స్వామి 22వ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజు శనివారం అర్చకులు స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

చింతకాని: మండలంలోని గాంధీనగర్‌లో మంజూరైన సీసీ రోడ్డు పనులకు మత్కేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర రావు శనివారం భూమి పూజ చేశారు. అనంతరం వెలుగు భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణానికి రూ.8 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరభద్రం, ఉప సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జంటహత్యల నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

### అదనపు కట్నం కోసం భార్య,మామ దారుణ హత్య
### బుధవారం కడిపికొండలో జరిగిన ఘోర సంఘటన
### వివరాలను వెల్లడించిన ఏసీపీ.. మడికొండ పోలీసులకు సీపీ అభినందన




కాజీపేటలోని కడిపికొండ లో గల రాజీవ్ గృహ కల్ప లో బుధవారం జరిగిన జంటహత్యల నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. శనివారం సాయంత్రం మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కడిపికొండకు చెందిన పొక్కుల లింగమూర్తి,సరస్వతిల రెండవ కుమారుడైన కుమారుడైన ప్రవీణ్ కు అదే గ్రామానికి చెందిన భాషబోయిన రాజశేఖర్ కుమార్తె రాజశ్రీ కి 2023 న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ సమయంలో ప్రవీణ్ కు వరకట్నంగా 3లక్షల రూపాయలు మరియు పెట్టుబోతలు ఇచ్చి వివాహం జరిపించారు. నిందితుడు ప్రవీణ్ హైదరాబాద్ లోని కొకకోలా కంపెనీలో ప్రైవేట్ జాబ్ చేస్తున్న క్రమంలో వీరికి ఒక్క బాబు మరియు పాప జన్మించారు. పాప పుట్టినప్పటి నుండి పని మానేసిన ప్రవీణ్ ఏదైనా బిజినెస్ చేసుకుంటానని అదనపు కట్నం కోసం తన భార్యను శారికంగా మరియు మానసికంగా వేధిస్తుండేవాడు. తన భార్య రాజశ్రీ పలుమార్లు తండ్రి రాజశేఖర్‌కు చెబుతూ బాధపడుతుండేది. ఈ కారణంతో మామ రాజశేఖర్ అల్లుడైన ప్రవీణ్‌ను నా కూతురిని అదనపు కట్నం కోసం వేధిస్తే నిన్ను చంపుతానని బెదిరించేవాడు. నిందితుడు ప్రవీణ్ కు,భార్య రాజశ్రీకు ఈనెల 17వ తేదీ మంగళవారం కట్నం గురించి గొడవ జరగగా త్రాగి ఉన్న మామ తనను ఎక్కడ చంపుతాడోనన్న భయంతో భార్య రాజశ్రీ,మామ రాజశేఖర్ లను ఇద్దరిని ఎలాగైనా హతమార్చాలని ప్రవీణ్ డిసైడ్ అయ్యాడు. దీంతో డీజిల్,బాటిల్ మరియు సుత్తి ని సిద్ధం చేసుకునాడు.

బుధవారం ఉదయం సుమారు 3గంటల ప్రాంతంలో సుత్తితో మొదట మామను,తర్వాత భార్య అయిన రాజశ్రీ ఇద్దరి తలల పై కొట్టి వారు బ్రతికితే ఎక్కడ చంపుతారో అని బయపడి వారి ఇద్దరి పై డీజిల్ పోసి అగ్గి పుల్లతో నిప్పంటించి ఇద్దరిని చంపి వేసి అనంతరం నిందితుడైన ప్రవీణ్ తన ఇద్దరు పిల్లలను తీసుకొని బయటకు వచ్చి ఎదురింటి వాళ్లను నమ్మించడానికి నిద్ర లేపి తన భార్య మరియు మామ ఇద్దరు కూడా గొడవపడి తగల పెట్టుకున్నారని నమ్మబలికి తానే స్వయంగా 108 మరియు 100 కు కాల్ చేశాడు. అనంతరం బంధువులకు కూడా అదే విదంగా చెప్పి నమ్మించాడు. విషయం తెలుసుకున రాజశ్రీ చెల్లెలు తేజశ్రీ అక్కడికి చేరుకోగానే ఎవిదంగా జరిగిందని బావ ప్రవీణ్ ను అడగగా పొంతన లేని సమాధానం చెబుతూ అక్కడ నుండి పారిపోయాడు. ఇన్నీ రోజులు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తిరిగి తన పిల్లలు ఎల ఉన్నారో అని తెలుసుకోవడానికి కడిపికొండకు రాగా మడికొండ పోలీసులు పట్టుకున్నారని ఏసీపీ తెలిపారు. హత్యకు ఉపయోగించిన సుత్తె మరియు డీజీల్ బాటిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన మడికొండ సీఐ పుల్యాల కిషన్,ఎస్ఐ రాజ్ కుమార్,మడికొండ పోలీస్ స్టేషన్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**